



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 15 ఆగష్టు 2025


## కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోని

# పంచాయతీ అధికారులు

- మునిదేవునిపల్లి, మల్కాపూర్ శివారులో వెంచర్ల నిర్మాణాలు
- అనుమతులేకుండానే ప్లాట్ల విక్రయాలు
- పార్కులు, 10% గ్రామపంచాయతీ భూములు కబ్జా
- అధికారులు మాత్రం మౌనమే
- పంచాయతీ అధికారులు మౌనం





కొండాపూర్ మేజర్ న్యూస్

2 లో..

## వచ్చే 24 గంటలు మరింత

# అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు . మంత్రులు పొంగులేటి, తుమ్మల , సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్.**

రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు.అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే

మిగతా 2 లో..






## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

6 లో..

## స్వాతంత్ర దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

7 లో..

## జలదిగ్బంధంలో వన దుర్గ మాత

8 లో..

## అధిక వర్షాలతో

# అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తో కలిసి అధిక వర్షాల వలన ప్రజల ప్రాణ మరియు ఆస్తి నష్టం కలగకుండా తీసుకోవలసిన చర్యలపై జిల్లా అధికార యంత్రాంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించిన అనంతరం గురువారం రోజున జిల్లా

మిగతా 2 లో..

# కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోని పంచాయతీ అధికారులు

(మొదటి పేజీ తరువాయి..)

కొండాపూర్ మండల పరిధిలో కలెక్టర్ ఆదేశాలను పంచాయతీ అధికారులు పట్టించుకోవడం మానేశారు. మునిదేవునిపల్లి గ్రామ శివారులోని ఓ ప్రైవేట్ వెంచర్ పూర్తి అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు, గేటెడ్ కమ్యూనిటీ అనుమతి లేకుండా చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించడం బహిరంగ రహస్యమైంది. గతేడాది జిల్లా పంచాయతీ అధికారి అక్రమ నిర్మాణాలపై నివేదిక ఇచ్చినా, అధికారులు పట్టించుకోలేదు. ఫలితంగా ప్రస్తుతం 60% పైగా ప్లాట్ల విక్రయాలు పూర్తయ్యాయి. మల్కాపూర్ శివారులోని నేషనల్ హైవే పక్కన మరో వెంచర్‌లో 183 సర్వే నంబర్లలో గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10% భూమి, పార్కు స్థలాలను నిర్వాహకులు కబ్జా చేసినా ౹ రెండు, మూడు కోట్ల విలువైన ఆస్తులు హస్తగతం అయినా ౹ ఇప్పటి వరకు ఒక్క చర్యా తీసుకోలేదు. వార్తాపత్రికల్లో కథనాలు రాసినా, కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా, అధికారులు కేవలం నోటీసులు ఇవ్వడం వరకు మాత్రమే పరిమితం అవుతున్నారు. ఆ తర్వాత వ్యవహారం 'సర్దుబాటు' దిశగా మాయమవుతుంది. "అక్రమ నిర్మాణాల నిర్వాహకులతో గ్రామ, మండల, జిల్లా పంచాయతీ అధికారుల అండదండలతోనే నిర్మాణాలు జరుగుతున్నాయి ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములు, పార్కులు, కమర్షియల్ నిర్మాణాలు అన్ని బహిరంగంగానే జరుగుతున్నా అధికారుల పట్టించుకోవడం లేదుగత రెండు మూడు సంవత్సరాలుగా కొండాపూర్ మండలంలో అక్రమ కట్టడాలు నిర్మాణాలు పెద్దఎత్తున పెరిగినా, ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ స్పందించి, నిర్లక్ష్యం ప్రదర్శించిన పంచాయతీ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భూములు, పార్కులు తిరిగి ప్రభుత్వ కంట్రోల్‌లోకి తీసుకోవాలి. భవిష్యత్తులో మరిన్ని అక్రమాలు" జరగకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూలి ... జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షాలు కురుస్తున్నాయని, గురువారం ఉదయం సగటున 3.9 ఏం .ఏం వర్షపాతం నమోదైందని మంత్రులు, సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయినప్పటికీ రానున్న 24 గంటల పాటు భారీ వర్ష సూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితి తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశామని, ముందస్తుగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల ల ప్రభుత్వ అధికారులు సిబ్బంది అందరూ కార్యస్తానాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కంట్రోల్ రూమ్ గురించిన సమాచారం విస్తృతస్థాయిలో ప్రచారం చేసి ప్రజలకు ఎక్కడైనా వర్షాల కారణంగా ఇబ్బందులు సమస్యలు తలెత్తిన వెంటనే కంట్రోల్ రూమ్ 08455 276155 కు ఫోన్ చేసి చెప్తే సమస్య పరిష్కరించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ముందు జాగ్రత్తగా నారాయణఖేడ్ జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని రోడ్డు సౌకర్యం సరిగా లేని మారుమూల ప్రాంతాలకు చెందిన గర్భిణీ స్త్రీలను ముందు జాగ్రత్తగా ఆసుపత్రులకు తరలించి సాంద్ర చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ, విద్యుత్ నీటిపారుదల శాఖ వైద్య ఆరోగ్యశాఖ పోలీస్ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ పరిస్థితులు తక్షణ పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు చేపట్టడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ , సంబంధిత శాఖ ల అధికారులు పాల్గొన్నారు .

# ఆర్థిక సహాయం అందించిన విగ్రాం శ్రీనివాస్ గౌడ్

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగలిగిద్ద గ్రామానికి చెందిన బ్రాహ్మణపల్లి శివలింగ అనే విద్యార్థికి ఇంజనీరింగ్ కాలేజ్ సిఎస్ఇ లో సీటు రావడంతో పై చదువుల నిమిత్తం గురువారం విగ్రాం రామ గౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్.. మాజీ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్.. విగ్రా %శీ% శ్రీనివాస్ గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు.. పై చదువులు నిమిత్తం చదువుకునే విద్యార్థులకు ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

# అధిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)



కలెక్టర్ జిల్లా అధికారులతో సంబంధించిన అంశాలపై చర్చించి ఆదేశాలు తగు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు మూడు రోజులు ఆకస్మికంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కారణాలు సహకారం అందించడానికైనా సిద్ధంగా ఉందని, జిల్లా అధికారి యంత్రాంగం అప్రయత్నం ఉండాలని అన్నారు. జిల్లాలోని ప్రజలు రాబోయే మూడు రోజులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం చేస్తున్న కృషికి సహకరించాలని అన్నారు. ప్రజలు అవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోరాదని, లో లెవెల్ కాజ్వేలు, వంతెనల పైనుండి వరద నీరు ప్రవహించే సమయంలో ఎట్టి పరిస్థితులను కూడా ప్రజలు మరియు వాహనాలు దాటరాదని సూచించారు. ప్రజలు దెబ్బతిన్న, పాడుబడ్డ ఇళ్లలో ఉండరాదని అన్నారు. మత్స్యకారులు, యువకులు చేపలు పట్టడానికి వాగులలోకి చెరువుల్లోకి వెళ్లారని సూచించారు, పశువుల కాపర్లు, రైతులు వాగులు గొర్రెలు చెరువుల సమీపంలో మేకలు, గొర్రెలు, పశువులను మేపరాదని, పిల్లలు ఈతలు కొట్టడానికి వాగులు, వంకలకు పంపరాదని, ప్రజలు విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ కోసం ఏర్పాటు చేసే జెండా ఫోల్ లను సమీపంలో గల విద్యుత్ లైన్లను చూసి జాగ్రత్తగా అమర్చాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 24 గంటలు అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్ నెంబర్ 08457-230000 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్ అబ్దుల్ హమీద్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే:



మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామానికి చెందిన కుడికాల లక్ష్మి శేఖర్ దంపతుల కూతురు మహేశ్వరి వెంకటేశం వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో కొల్చారం తాజా మాజీ సర్పంచ్ కరెంట్ ఉమా రాజా గౌడ్ సొసైటీ చైర్మన్ నాగూరి మనోహర్ పాండ్ర వెంకటేశం ఆశన్న గారి ఆంజనేయులు ముత్యం అనిల్ కుమార్ కమ్మరి దుర్గపతి ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన మధూవరులను ఆశీర్వదించారు.

## 108 అంబులెన్స్‌లోనే మహిళ ప్రసవం.

**సంగారెడ్డి ప్రతి నిధి మేజర్ న్యూస్.**



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన బేగారి సుజాత (26) గురువారం ఉదయం పురిటి నొప్పులతో బాధ పడుతున్నారు. ఉదయం 7:28 గంటలకు కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, కంది అంబులెన్స్‌లో ఉన్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చిరంజీవి, పైలట్ రంజిత్ తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.సుజాతను కుటుంబ సభ్యులతో కలిసి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా, అరబిందో కంపెనీ సమీపంలో ఆమెకు తీవ్రమైన నొప్పులు మొదలయ్యాయి. ఈ పరిస్థితిలో చిరంజీవి, పైలట్ రంజిత్ సహకారంతో అంబులెన్స్‌లోనే సుజాత ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చారు.తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉండగా, అంబులెన్స్‌లో ప్రాథమిక వైద్యం అందించి వారిని సంగారెడ్డి మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఆసుపత్రి వైద్య సిబ్బంది, కుటుంబ సభ్యులు 108 సిబ్బంది చిరంజీవి, రంజిత్ సేవలను అభినందించారు.

## వివిధ గ్రామంలో స్ట్రీట్ లైట్ ల ఏర్పాటు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ :**



భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మన సదాశివపేట మండలానికి మొదటి విడతగా 5 సోలార్ స్ట్రీట్ లైట్ అందజేశారు. కావున వివిధ గ్రామంలో స్ట్రీట్ లైట్ ల ప్రారంభోస్థావం కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు కర్ణం ఆదిత్య అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం ఆత్మకూర్ లో ప్రారంభమై ముభారకపూర్ లో ముగిసింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆదిత్య మాట్లాడుతూ ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు తన సొంత నిధులతో 5 గ్రామాలలో సోలార్ స్ట్రీట్ లైట్ ను ఏర్పాటు చేశారన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను తీరుస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు దర్జి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శులు నామ హరీష్, భరత్ యాదవ్, గొల్లగూడెం మాజీ ఉప సర్పంచ్ స్వప్న శ్రీశైలం, మద్దికుంట ఉప సర్పంచ్ సుభాన్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీకాంత్, జగన్నాథ్ రెడ్డి, మొగులయ్య, సుభాష్, నాగరాజు, విఠల్, అనిల్, శేఖర్, కాశినాథ్, శేఖర్, మల్లేశం, శ్రీకాంత్, నవీన్, నితీష్ మరియు ఆత్మకూర్, అంకేనపల్లి, గొల్లగూడెం, నదికంది, ముభారకపూర్ బి గ్రామాల బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**- డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్**

**రేగోడు మేజర్ న్యూస్:**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మెదక్ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన రేగోడు ప్రభుత్వ ఆసుపత్రిని డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులు, ల్యాబ్, ఆస్పత్రి పరిసరాలు, పరిశీలించి మందుల స్టాక్ వివరాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులకు గురైన రోగులకు మెరుగైన చికిత్సలు అందించాలని వైద్యులకు డిఎంహెచ్ఓ సూచించారు. ఆయన వెంట డాక్టర్లు హరిప్రసాద్, నవ్య శ్రీ, స్థానిక డాక్టర్ శ్వేత, సిబ్బంది, ఈశ్వర్ గౌడ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు



# మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు



**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం నాడు మాదకద్రవ్యాలు నియంత్రణపై మునిపల్లి ఎస్సై జగదీష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పెడదారి పట్టకుండా ఎలా ఉండాలి మనల్ని మనం ఎలా నియంత్రించుకోవాలి మనం ఇప్పుడు ఎలా ఉంటే భవిష్యత్తులో ఎలా ఉంటాం అనే దృగ్విషయని విద్యార్థులకు ఎస్సై జగదీష్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురభి చైతన్య, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రజిత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవవధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ , పట్లోళ్ల జైపాల్ రెడ్డి

**మునిపల్లి మేజర్ న్యూస్ :**



మండలంలోని బుసరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బగిలి ఇంద్రసేనరెడ్డి కుమార్తె నవదీత రెడ్డి మనోహర్ రెడ్డి వివాహం సంగారెడ్డి జి ఆర్ ఆర్ కన్వెన్షన్ లో జరగగా స్థానిక నాయకులతో కలసి నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, పట్లోళ్ల జయపాల్ రెడ్డి కార్యక్రమంలో బుసారెడ్డిపల్లి తాజా మాజీ సర్పంచ్ మంతూరి స్వప్న శశికుమార్ మండల బిఆర్ఎస్ కార్యదర్శి శశి కుమార్ , బిఆర్ఎస్ నాయకులు, విట్టల్ , మైనార్టీ యువ నాయకులు పడకంటి హఫీజ్, సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఎస్సై ఆధ్వర్యంలో డాగ్ స్క్వాయిడ్ తనిఖీలు



**రేగోడు మేజర్ న్యూస్:**

జిల్లా అధికారుల ఆదేశానుసారం ఎస్సై పోచయ్య ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన రేగోడుతో పాటు మండల పరిధిలోని లింగంపల్లిలో మత్తు పదార్థాలపై కిరాణా, పాన్ షాప్ లు జన సంచారం ఉన్న ప్రదేశాల్లో డాగ్ స్క్వాయిడ్ లతో తనిఖీలు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలు సేవించిన, అమ్మిన, కొన్న వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

## బైక్ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూర్ మండల కేంద్రంలోని తాజ్ మహల్ గార్డెన్ లో జరిగిన శు భకార్యానికి చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామానికి చెందిన ఇరువురు ద్విచక్ర వాహ నంపై వచ్చి శుభకార్యం అనంతరం తిరిగి వెళు _న్నారు. ఈ క్రమంలో మద్దూరు పెద్ద వాగు సమీపంలో ఓ టర్నింగ్ వద్ద గేదె అడ్డుగా రావడంతో టర్నింగ్ వద్ద చెట్లు ఏపుగా పెరిగి కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనంపై నుండి పడి ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 కి ఫోన్ చేసి సమాచారం అందించడంతో 108 నిర్వాహకులు ప్రథమ చికిత్స అందించి వైద్య చికిత్సల కోసం చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డు వెంట వెళ్లే ప్రయాణికులకు ఈ క్రాసింగ్ వద్ద చెట్లు పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించగా పలుమార్లు ప్రమాదాలు జరిగాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చెట్లను తొలగించి ప్రమాదాలను నివారించాలని స్థానికులు ప్రయాణికులు కోరుతున్నారు.

## నల్ల పోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు:

**మెదక్ మేజర్ న్యూస్**

మండల పరిధిలోని తునికి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు గురువారం నాడు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ ఈఓ రంగారావు, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ , హుండీ సూపర్వైజర్ వెంకటయోగి శ్రీనివాస్ మరియు పోలీస్ సిబ్బంది ఆద్వర్యంలో నిర్వహించారు. శివ శక్తి సేవ సమితి హైదరాబాద్ నుండి వచ్చిన మహిళా బృందం మరియు ఆలయ సభ్యులు కలిసి హుండీనీ లెక్కించారు. ఈ సందర్భంగా ఈఓ రంగా రావు మాట్లాడుతూ హుండీ నాలుగు నెలల పంతొమ్మిది రోజులకు గానూ హుండి లెక్కించగా 7 లక్షల 43 వేల 345 రూపాయలు వచ్చినట్లు ఈఓ తెలియజేశారు. హుండీలో వచ్చిన ఆదాయం అమ్మవారి ఖాతాలో జమచేయడం జరుగుతుందని, ఇట్టి ఆదాయాన్ని ఆలయ అభవృద్ధికి వినియోగించడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రెనోవేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, దేవులపల్లి రాములు, గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి, పూజారులు శివప్ప, విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ నాయకులు




**మెదక్ మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావును తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ (టీవైజెఎఫ్) స్టేట్ జాయింట్ సెక్రటరీ నాగరాజు చారి తో పాటు మెదక్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మరియు జిల్లా నాయకుల ఆధ్వర్యంలో గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు చారి మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం బదిలీపై మెదక్ జిల్లా కి వచ్చిన ఎస్పీ శ్రీనివాసరావు ఇటీవల మెదక్ జిల్లాలో జరిగిన రెండు మర్డర్ కేసులను సవాల్ గా తీసుకొని అతి తక్కువ సమయంలో అనధి కాలంలో రెండు మర్డర్ కేసులను ఛేదించడం జిల్లా పోలీస్ యంత్రాంగానికి మెదక్ జిల్లా వాసులకు గర్వించదగ్గ విషయం అన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రజలంతా ఎస్పీ శ్రీనివాసరావుని పోలీస్ యంత్రాంగాన్ని అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు సంభదించిన జర్నలిస్ట్ లు యాదగిరి, భరత్ గౌడ్, శ్రీశైలం, జమీర్, ప్రవీణ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన




**మెదక్ మేజర్ న్యూస్**

ఋన్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాని మేరకు తూప్రాన్ మున్సిపాలిటీ లోని 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య మరియు వివిధ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, గురువారం తూప్రాన్ పరిధిలోని 12వ వార్డులో వాటర్ లో క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం జరిగింది, 8వ వార్డులో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహణ కల్పించడం జరిగింది. వర్ష కాలం దృశ్య అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పడం జరిగింది. ప్లాస్టిక్ వాడకాన్నినిషేదించాలని, ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్దాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. వీది కుక్కల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించడం జరిగింది మరియు మొదలగు కార్యక్రమాలు మునిసిపల్ కమీషనర్ శ్రీ పాతూరి గణేష్ రెడ్డి ఆదేశాలతో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది మధు, భాస్కర్, విష్ణు, వినోద్,

# ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలను భోజనాన్ని తిని వంట పదార్థం నాణ్యతను పరిశీలన

**మెదక్ మేజర్ న్యూస్**



తూప్రాన్ బాలుల గురుకుల పాఠశాలలో సామాజిక బాధ్యతతో కార్పొరేట్ కంపెనీలు చేసే దాతృత్వము సమాజంలో మార్పులకు కారణ మై తుంది అని, దానికి సాక్ష్యమే టోల్ ప్లాజా వద్దనున్న ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల అని తూప్రాన్ ఆర్డీవో శ్రీ జయ చంద్రారెడ్డి అన్నారు. ఆయన ఈరోజు ఇంటర్మీడియట్ వరకు ఉన్న ఈ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. వారితో కలిసి మెస్ లో భోజనాన్ని తిని వంట పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గతంలో రవాణా మరియు బీసీ శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ యాదృచ్ఛికంగా ఈ పాఠశాలను సందర్శించిన సందర్భంలో వారు సూచించిన విధంగా జిల్లా కలెక్టర్ యొక్క సహకారంతో వి ఎస్ టి ఐటిసి మరియు స్థానికంగా ఉండే పరిశ్రమల సహాయంతో ఈ పాఠశాల కు కావలసిన కొన్ని మౌలిక వసతులను కల్పించడం వలన పాఠశాల పట్ల విద్యార్థుల యొక్క దృక్పథం మారి వారు చదువులో క్రీడల్లో రాణించి, గత సంవత్సరం ఫలితాలలో రాష్ట్రంలోనే అత్యధిక మార్కులను సాధించినట్లుగా మరియు ప్రవర్తనలో గుణాత్మకమైన మార్పులు కనిపిస్తున్నట్లుగా పాఠశాల సిబ్బంది ఆర్డిఓకు తెలియజేశారు. ఇటీవల కాలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, అలాగే రగ్బీ జాతీయ పోటీలలో పాల్గొన్న పాఠశాల విద్యార్థులను ఆర్డిఓ అభినంది ంచారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలందరితో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత సత్ప్రవర్తన మనకు సంతృప్తిని కలిగిస్తుందని, జీవితం మీద సానుకూల దృక్పథం పెరిగి, మనం మంచి పౌరులుగా తయారు కావడానికి దోహదం డుతుందని వారికి ఉద్బోధించారు. పిల్లల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న ఉద్యానవన వసతులను ఆయన పరిశీలించి, ఆర్డిఓ ఆఫీస్ తరపున తాము కూడా చేయూతనిస్తామని అక్కడ చెట్ల చుట్టూ పిల్లల తల్లి దండ్రులు సేద తీరేవిందంగా నిర్మిస్తామని ఆయన పాఠశాల యజమాన్యానికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సువాసిని , శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వర్షం మాటున విష వ్యర్థా జలాలు విడుదల

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్, పరిధిలోని పారిశ్రామిక వాడలో వర్షం మాటున పలు పరిశ్రమలు పెద్ద ఎత్తున రసాయన వ్యర్థ జలాలను ఫ్యాక్టరీ అవుట్లెట్ ల నుంచి బహిరంగ ప్రదేశాల్లోకి , పక్కన ఉన్న చెరువులోకి విడుదల చేశారు. పరిశ్రమల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున విడుదలైన విష వ్యర్థాలతో సామాన్య ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పలు పరిశ్రమలు యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాలలో, ప్రధాన కాలువలలోకి రసాయన వ్యర్థా జలాలను విడుదల చేయడంపై స్థానికులు పిసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు తక్షణమే బాధ్యులైన పరిశ్రమపై తగు విధంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని గడ్డపోతారం, మున్సిపల్ పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు.

## ముగ్గుల పోటీలు

**మద్దూరు/మేజర్ న్యూస్.....**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మద్దూరు మండలంలోని సలాకాపూర్ గ్రామంలోని పాఠశాలలో ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయభాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళ రైతులకు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు కే కిరణ్ ప్రసాద్, బి శ్రీనివాస్, గడిపే అనిల్ కుమార్, బి భాస్కర్, పి రమేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా కార్యక్రమాన్ని పరిశీలించిన కన్సల్టెంట్

**జిన్నారం మేజర్ న్యూస్:**



జాతీయ ఫైలేరియా నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సెంట్రల్ ఫైలేరియా కన్సల్టెంట్ లక్ష్మణ్ గురువారం జిన్నారం మున్సిపాలిటీలోని కొడకంచి,మాదారం గ్రామాలలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటింటికి ఫైలేరియా సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు.అనంతరం జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఫైలేరియా కార్యక్రమాన్ని చేపడుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కోమలి, హత్నూర సిహెచ్ఓ పురుషోత్తం, జిన్నారం సిహెచ్వో బాలరాజ్, సిబ్బంది శివతేజ, మంజుల, ఆశ కార్యకర్తలు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య హెచ్చరించారు. గురువారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. రెండు రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నాయని ప్రజలు ఎవరు బయటకు రావద్దని సూచించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలమైన ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. ఏదైనా అత్యవసర సహాయం అవసరమైతే 83338 88543 నంబర్ కు సంప్రదించాలని సూచించారు.

# గ్రామాల పురోఅభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం



**కొండపాక మేజర్ న్యూస్.....**

రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెంది రాష్ట్రపతి అవార్డుకు ఎంపిక కావాలని అందుకు గ్రామాలు అభివృద్ధి చెంది రాష్ట్రంలోనే ముందు ముందు లో ఉండాలని గ్రామ ప్రత్యేక అధికారి తిరుపతిరెడ్డి అన్నారు మండల పరిధిలోని బందారం గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో ఆయన ప్రత్యేకంగా పాల్గొని మాట్లాడారుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న 14వ వార్షిక బడ్జెట్ ప్రకారము గ్రామాలలో నెలకొన్న మౌలిక వసతులు సమృద్ధిగా పనులు జరగాలని ఆయన అన్నారు గ్రామాలు రాష్ట్రంలో అభివృద్ధి చెంది రాష్ట్ర అవార్డు కోసం పనిచేయాలని ఆయన అన్నారువర్షాకాలం వర్షాలు ఎక్కువ పడడంతో గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు గ్రామాల్లో ఉన్న వీధిలైట్లు డ్రైనేజీ ఇతర మౌలిక వసతులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆయన సూచించారు దోమల వలన అనేక వ్యాధులు వ్యాపిస్తాయని అందుకు గ్రామంలో గడ్డి మందు పిచికారి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజమణి స్వామి నాథ్ రెడ్డి ఏఎన్ఎం బాలలక్ష్మిఅంగన్వాడి టీచర్లు రజిత అందాలు సిఏ రజిత మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్ట పరశు రాములు కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ నిమ్మదుర్గారెడ్డిమాజీ మల్లారెడ్డిఉప సర్పంచ్ వెంకటేష్ కొలుపులగంగాధర్ గంగులమల్లేశం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర దినోత్సవం, కృష్ణాష్టమి సందర్భంగా మాంసం దుకాణాలు బంద్

**సంగారెడ్డి, ఆగస్టు 14 :మేజర్ న్యూస్**

సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని మాంసం దుకాణాలు నేడు, రేపు మూతపడనున్నాయి. ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం, 16న కృష్ణాష్టమి పండుగలను పురస్కరించుకుని మాంసం దుకాణాలను మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.నిబంధనలను ఉల్లంఘించి దుకాణాలు తెరిచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ ఆదేశాలు బుధవారం విడుదలయ్యాయి. మటన్ చికెన్ వ్యాపారులు గమనించాలని కోరారు.

## ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్**

కృష్ణాష్టమి పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల కేంద్రంలోని వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ పసల సంతోష్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.బాల బాలికలు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో విశేషంగా ఆకట్టుకున్నారు.సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా చిన్నారుల తల్లిదండ్రులు వారిని అలంకరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పసాల శోభ,మండల మహేష్, పిడి రవి,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ మందిర్ లోకి చేరిన మురికి నీరు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



ఇది సదాశివపేట మండల పరిధిలోని ముబారక్ పూర్ గ్రామం లోని హనుమాన్ మందిర్ పరిస్థితి. గుడి పక్కన పిచ్చి మొక్కలు చెత్తాచెదారంతో నిండిన భావి గుడిలోకి వస్తున్న డ్రైనేజీ నీరుతో భక్తులు గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దేవుడి కే కష్టం వస్తే మా పరిస్థితి ఏంటని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ కార్యదర్శి ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామ మాజీ సర్పంచ్, కార్యదర్శి గ్రామంలోని ప్రజలు ప్రతి ఒక్కరు దీనిని బాధ్యతగా తీసుకొని గ్రామం లోని గుడిని బాగు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్**

గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామ శివారులో కల్పనా వెంచర్లో గురువారం చోటుచేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని మగ వ్యక్తి అందాజా 30 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి కల్పనా వెంచర్లో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు.మృతుని బ్యాట్ జేబులో ఇలాంటి ఆధారాలు లభించలేదు వెంచర్ సూపర్వైజర్ రమేష్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక ఆత్మకమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి

తోగుట..రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా సోదరు డి కుమర్తె వివాహం లో కోక పేటలో ఓం కన్వెన్షనల్ వివాహ వేడుకలు దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, తోగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాల సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## రేషన్ బియ్యం అక్రమ రవాణా

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్.**



గురువారం సాయంత్రం హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ తన బృందంతో పెట్రోలింగ్‌లో ఉన్నారు. కర్ణాటక సరిహద్దు వైపు వెళ్తున్న టవేరా వాహనం అనుమానం కలిగించడంతో ఆపి తనిఖీ చేశారు.తలుపులు తెరిచే సరికి అందులో రేషన్ బియ్యం బస్తాలు కుప్పలుగా కనిపించాయి. వెంటనే డ్రైవర్‌ను ప్రశ్నించగా, అతను బీదర్ జిల్లా వాసి సునీల్ కుమార్ అని, తెలంగాణ లబ్ధిదారుల వద్ద నుండి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి కర్ణాటకలో అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఒప్పుకున్నాడు.ఈ అక్రమ రవాణా ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని, పేద ప్రజలను మోసం చేస్తున్నట్లు స్పష్టమైంది. పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకుని, బియ్యాన్ని దిగ్వాల్ ఏ ఎం సి సెంటర్‌కు తరలించారు. సునీల్ కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు."ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు" అని ఎస్ఐ దోమ సుజిత్ హెచ్చరించారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతుగా 22,616 రూపాయల నగదు ను గురువారం పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఎండి కాజాకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందించడం జరిగిందని మునుముందు మరింత అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ వరదరాజు, తో పాటు గ్రామస్తులు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీల పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్

**రామచంద్రపురం**



డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 14 వ బ్లాక్ లో గతంలో ఎప్పుడో వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు అని మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ ప్రోగ్రామ్ లో బస్తీ వాసులు,మహిళలు తెలుపడంతో జలమండలి విభాగం ద్వారా సుమారు 8.50 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మంజూరు చేయించి,ఈరోజు స్థానికుల కోరిక మేరకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .వారితో సిఎం మల్లేష్,చాకలి నరసింహ,సత్తయ్య,బసప్ప,జలమండలి సిబ్బంది నాయక్,ప్రవీణ్,యాదగిరి,శ్రీకాంత్,ఖాజా పెద్ద ఎత్తున మహిళలు.

## విగ్రహ ఆవిష్కరణ ఆహ్వానం

**సంగారెడ్డి, ఆగస్టు 14 మేజర్ న్యూస్:**

సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను గురువారం డీఎస్పీ సత్తయ్య గౌడ్‌కు అందజేశారు.ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలివచ్చి మహానాయకుడి జ్ఞాపకాలను స్మరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రమేష్ గౌడ్, లింగా గౌడ్, కృష్ణ గౌడ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## - శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలో చిన్నారులు.



**మిరుదొడ్డి, మేజర్ న్యూస్...**
మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం రోజున ముందస్తుగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు . చిన్నారులు గోపిక, శ్రీకృష్ణ వేషధారణలతో తోటి విద్యార్థులను ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు పాల ఉట్టిని కొట్టి సంబరాలు జరుపుకున్నారు. కృష్ణుడి వేషధారణలో చిన్నారి కృష్ణులు ఉట్టికొట్టే తీరు అందర్నీ అలరించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సత్తు సుజాత మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పాఠశాలల్లో నిర్వహిస్తామని అన్నారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలను బలోపేతం చేయడానికి ఒక అవకాశం అన్నారు. విద్యార్థులు కృష్ణుడి జీవితం నుండి విలువైన పాఠాలను నేర్చుకుంటారని తెలిపారు.పండుగల సంస్కృతి సాంప్రదాయాలను భావి తరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్/ ప్రిన్సిపాల్ సత్తు మహిపాల్ రెడ్డి ఉపాధ్యాయులు సుతారి ఆంజనేయులు,మంచాల సంపత్,తిరుమల రాణి ,మంగ,స్వప్న,తార,జ్యోత్స్న తో పాటు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడిగా పెరుమళ్ళ పవన్ ముదిరాజ్

**సంగారెడ్డి నియోజకవర్గం మేజర్ న్యూస్**



బిజెపి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన పెరుమళ్ళ పవన్ కుమార్ ముదిరాజ్ నియమితుల య్యారు. ఈ విషయాన్ని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. పవన్ కుమార్ విద్యార్థి దశ నుంచే ఆర్.ఎస్.ఎస్, ఏబీవీపీ కార్యకర్తగా పనిచేశారు. 2002లో బిజెపి బూత్ సాయి కార్యకర్తగా, 2003-2006 మధ్య బీజేవైఎం పట్టణ కార్యదర్శిగా, 2006-2009 ప్రధాన కార్యదర్శిగా, 2009-2012 పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం 2013-2016 వరకు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షునిగా, 2016-2019 మధ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, 2019-2024 మధ్య జిల్లా అధ్యక్షునిగా, 2024-25లో రాష్ట్ర అధికార ప్రతినిధిగా సేవలందించారు.పార్టీ కోసం తనకున్న కృషిని గుర్తించి ఈ బాధ్యత అప్పగించినందుకు ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి వారికి పవన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాల కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## ఎరువుల దుకాణం ఆకస్మిక తనిఖీ

**కంది, మేజర్ న్యూస్.**



కంది మండలంలోని బేగంపేట గ్రామంలోని ఓ ఎరువుల దుకాణం వద్ద గురువారం ఉదయం కాస్త గందరగోళం నెలకొంది. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ ఆకస్మికంగా తన బృందంతో అక్కడికి చేరుకున్నారు. దుకాణంలో స్టాక్ బోర్డు సరిగా ప్రదర్శించారా, నిల్వలు సమృద్ధిగా ఉన్నాయా అన్న విషయాలను ఆయన స్వయంగా పరిశీలించారు.రైతులకు అధిక ధరకు ఎరువులు విక్రయించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని శివప్రసాద్ హెచ్చరించారు. "రైతులపై భారమయ్యే ఏ విధమైన అక్రమాలు సహించము" అని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు కూడా పాల్గొన్నారు.


## నిరుపేద వధువు వివాహానికి ఆర్థిక సాయం..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేటమండల కేంద్రానికి చెందిన మామిడాల సరిత కుమార్తె తేజశ్రీ,వివాహానికి గురువారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంతారెడ్డి తిరుపతిరెడ్డి, సహకారంతో వధువు వివాహానికి గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చల్మేటి నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు, మాజీ సర్పంచ్ సంగు స్వామి, లచ్చపేట రాములు గౌడ్, బజార్ చిన్న తిరుమల గౌడ్, మావూరం వినయ్, నగేష్, రాజు,తదితరులు పాల్గొన్నారు.



## పుస్తె మట్టెల వితరణ



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రానికి చెందిన మామిడాల సరిత కుమార్తె తేజశ్రీ వివాహం స్థానిక రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో గురువారం జరిగింది. ఈ వివాహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజా మహేందర్ వధువుకు పుస్తె మట్టేలను అందించారు. అలాగే బిజెపి నాయకుడు చల్మేటి నరేందర్, వధువు కుటుంబ సభ్యులకు 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నసీరుద్దీన్, మాజీ సర్పంచ్ సంగుస్వామి,చల్మేటి శివప్రసాద్, రామచంద్రం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**కొండపాక మేజర్ న్యూస్...**

మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో శాంభవి మోడల్ స్కూల్ గురువారం ముందస్తుగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా చిన్నారులు గోపిక, శ్రీకృష్ణ వేషధారణలతో తోటి విద్యార్థులనుఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు పాల ఉట్టిని కొట్టి సంబరాలుజరుపుకున్నారు. కృష్ణుడి వేషధారణలో చిన్నారి కృష్ణులు ఉట్టికొట్టే తీరు అందర్నీ అలరించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మిద్దె రమేష్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పాఠశాలల్లో నిర్వహిస్తామని అన్నారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలను బలోపేతం చేయడానికి ఒక అవకాశం అన్నారు. విద్యార్థులు కృష్ణుడి జీవితం నుండి విలువైన పాఠాలను నేర్చుకుంటారు, పండుగ యొక్క ప్రాముఖ్యత విద్యార్థులు తెలుసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణాష్టమి సంబరాలు...

**దుబ్బాక మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని మల్లయపల్లి ప్రభుత్వ పాఠశాలలో గురువారం రోజున ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి సంబరాలు చిన్నారులతో జరుపుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రాములు మాట్లాడుతూ మల్లయ్య పల్లి ప్రభుత్వ పాఠశాలలో కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా చిన్నారులతో వేషధారణ డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మన సాంప్రదాయాలని మనం గౌరవించుకోవలసిన బాధ్యత మన మీద ఉందని అన్నారు. విద్యార్థులు అనేవారు అన్ని రంగాలలో ముందుండాలని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంగా నా బాధ్యత నిర్వహిస్తున్నానని ఈ పాఠశాలను మరింత ముందుకు తీసుకపోవడానికి నా వంతు ప్రయత్నం కూడా ఉంటుందన్నారు. మూతబడి ఓపెన్ అయిన పాఠశాలను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత వీవీ రేఖా అంగన్వాడి టీచర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా టై బెల్టులు షూజ్ పంపిణీ

**రేగోడు మేజర్ న్యూస్:**

విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టులు,ఐడికార్డులు, షూజ్ లను గురువారం మండల కేంద్రమైన రేగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాత పోచారం గ్రామానికి చెందిన చెవుల బాలయ్య, ఎంఈఓ గురునాథ్ కాంప్లెక్స్ హెచ్ఎం సుశీల, ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. దాత మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో బాగా చదివి తల్లిదండ్రులు ,గురువులకు మంచి పేరు తెచ్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని దాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్,ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి జయశంకర్, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకె రమేష్, మాజీ సర్పంచ్ బాదన పల్లి నర్సింలు,మాజీ ఎంపిటిసి సభ్యులు గొల్ల నర్సింలు, బషీరామ్ యాదవ్,అంజయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

ఎడతెరిపి లేని వర్షాల నేపథ్యంలో మల్కాపూర్, కొండాపూర్ చెరువులను తాసిల్దార్ అశోక్ ఇరిగేషన్, పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు కట్టలు, అలుగుల పరిస్థితిని ఆరా తీశారు. మండలంలోని అధికారులు ఆయా గ్రామాల్లోనే ఉండాలని సూచించారు. అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, ఏవైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని తాసిల్దార్ అశోక్ కోరారు.

## భా జ పా జిల్లా ఉపాధ్యక్షులుగా అమ్రాది యెల్లయ్య

**కొండాపూర్ మేజర్ న్యూస్**



భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా కమిటీని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారు జిల్లా పార్టీ కార్యాలయంలో నూతన కమిటీని ప్రకటించారు.ఆ కమిటీలో కొండాపూర్ గ్రామానికి చెందిన అమ్రాది యెల్లయ్యను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు.ఈ సందర్భంగా అమ్రాది యెల్లయ్య మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారికి అలాగే నా ఎన్నికకు ప్రత్యక్షంగా,పరోక్షంగా దోహధపడిన రాష్ట్ర జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.జాతీయ పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో నాకు అవకాశం కలిగినందున పార్టీ యొక్క నియమ నిబంధనలకు కట్టుబడి ఉండి పార్టీ సిద్ధాంతాలను విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.అదే విధంగా శ్రీ నరేంద్ర మోదీ గారి కేంద్ర ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను మరియు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహ పథకాలను అట్టు అడుగున ఉన్న ప్రజలకు చేరేలా పని చేస్తానని తెలియజేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే:



**మెదక్ మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామానికి చెందిన కుడికాల లక్ష్మి శేఖర్ దంపతుల కూతురు మహేశ్వరి వెంకటేశం వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో కొల్చారం తాజా మాజీ సర్పంచ్ కరెంట్ ఉమా రాజా గౌడ్ సొసైటీ చైర్మన్ నాగూరి మనోహర్ పాంద్ర వెంకటేశం ఆశన్న గారి ఆంజనేయులు ముత్యం అనిల్ కుమార్ కమ్మరి దుర్గపతి ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన మధూవరులను ఆశీర్వదించారు.

## ఒకే కాన్పులో ముగ్గురు ఆడశిశువులు జననం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల కేంద్రానికి చెందిన సంయుద్దీన్ దంపతులకు అరుదైన సంతోషం కలిగింది. గతంలో ఒక ఆడశిశువు ఉన్న వీరికి, మళ్లీ డెలివరీ నిమిత్తం భార్యను హైద్రాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించారు. గత రాత్రి పురిటి నొప్పులు రావడంతో సంగారెడ్డిలోని సన్‌రైజ్ హాస్పిటల్‌కు తరలించగా, ఒకే కాన్పులో ముగ్గురు ఆడశిశువులు పుట్టారు. తల్లి, శిశువుల ఆరోగ్యం బాగున్నట్లు వైద్యులు తెలిపారు.

# స్వాతంత్ర దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వాణ కోసం జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలో గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో చేస్తున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముఖ్య అతిథికి, ఇతర విఐపి లకు, అధికారులకు, మీడియా వారికి, విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వర్షాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని, జాతీయ సమైక్యత ప్రతిబింబించేలా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ముందస్తు నిర్దేశించిన సమయం ప్రకారం పోలీస్ పెరేడ్, ముఖ్య అతిథి ప్రసంగం, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రశంస పత్రాల ప్రధానం తదితరుల అన్ని కార్యక్రమాలు నిర్వహించాలని, స్టేజి డెకరేషన్, సౌండ్ సిస్టం ఏర్పాటు, వివిధ శాఖల స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ ఇతర అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన



**సంగారెడ్డి, ఆగస్టు 14 :మేజర్ న్యూస్**


మల్కాపూర్ అండర్‌పాస్ రోడ్ వద్ద వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రయాణం సాగిస్తున్నారు. హెల్మెట్, సిగ్నల్, లైన్ డిసిప్లిన్ పాటించకపోవడంతో పాటు, ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపివేయడం వల్ల తీవ్ర రద్దీ ఏర్పడుతోంది.స్థానికుల సమాచారం మేరకు, ముఖ్యంగా సాయంత్రం సమయంలో వాహనాల నిలిపివేత, రాంగ్ సైడ్ డ్రైవింగ్, వేగ నియంత్రణ లేకపోవడం వలన ట్రాఫిక్ జామ్‌లు తరచూ జరుగుతున్నాయి. ఇది పాదచారులకూ ప్రమాదకర పరిస్థితులు సృష్టిస్తోంది.అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులపై జరిమానాలు విధించాలని స్థానికులు కోరుతున్నారు. “చట్టం కఠినంగా అమలు చేస్తేనే ఈ గజిబిజి తగ్గుతుంది” అని వారు హెచ్చరిస్తున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంగారెడ్డిలో సర్వం సిద్ధం

**సంగారెడ్డి, ఆగస్టు 14 :మేజర్ న్యూస్.**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌ను ఆకర్షణీయంగా అలంకరించారు. గురువారం జరిగిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగిలా బృందాలు, బాంబ్ స్క్వాడ్లతో పరేడ్ గ్రౌండ్స్ లో తనిఖీలు చేపట్టామని తెలిపారు. భద్రతా ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని, సిబ్బంది పరేడ్ ప్రాక్టీస్‌ను పర్యవేక్షించామని పేర్కొన్నారు.రేపు ఉదయం 9:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మాత్యులు సి. దామోదర రాజనర్సింహ ప్రధాన అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.









# జలదిగ్బంధంలో వన దుర్గ మాత



**మెదక్ మేజర్ న్యూస్**

ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో వనదుర్గా ప్రాజెక్టు పొంగిపొర్లుతోంది.మంజీర నది పాయలు పరవళ్ళు తొక్కుతున్నాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని వదలడంతో వనదుర్గామాత ఆలయ సమీపంలో ఉన్న వనదుర్గ ప్రాజెక్ట్ 30 శతకోటి ఘనపుటడుగుల ఆనకట్ట పూర్తిగా నిండి పొంగిపొర్లుతోంది. ప్రాజెక్టు పై నుంచి గంగమ్మ పరవళ్ళు తొక్కుతూ వర దుర్గామాత ప్రధాన ఆలయం ముందున్న నదీ పాయ ఉధృతంగా ప్రవహిస్తుంది. వనదుర్గామాత ప్రధాన ఆలయాన్ని వరదనీరు చుట్టుముట్టేయడంతో ముందు జాగ్రత్తగా గురువారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. వనదుర్గామాత ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఏర్పాటు చేసి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పిస్తున్నారు. వరద ఉధృతి తగ్గుముఖం పట్టగానే మూలవిరాట్ అమ్మవారి దర్శనం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు










# ప్రారంభమైన బాస్కెట్ బాల్ శిబిరం

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని కంకోల్ వోక్సెన్ యూనివర్సిటీలో గురువారం నాడు బాస్కెట్ బాల్ శిబిరం ప్రారంభించారు. ఈ శిబిరం ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని తెలంగాణ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పృధ్వీశ్వర్ రెడ్డి, వోక్సెన్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రౌల్ వి. రోడ్రిగేజ్ , వోక్సెన్ యూనివర్సిటీ హెడ్ ఆఫ్ స్పోర్ట్స్ విశాల్ లు తెలిపారు. ఈ శిబిరం తెలంగాణ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో అండర్-18 రాష్ట్ర బాస్కెట్ బాల్ కోచింగ్ ఆగస్టు 30న ముగుస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచిన 49 మంది యువ క్రీడాకారులకు గాను ఇందులో 24 మంది బాలురు, 25 మంది బాలురు ఈ శిబిరానికి ఎంపికైనట్లు తెలిపారు. వీరిని రానున్న 75వ జూనియర్ నేషనల్ బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ కోసం సిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు.




# నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ.

**మద్దూర్/మేజర్ న్యూస్....**

దూల్మిట్ట మండల నూతన ఎంపీడీవో గా బి లక్ష్మప్ప గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దూల్మిట్ట మండల అభివృద్ధి కోసం తమ వంతుగా కృషి చేస్తానని అన్నారు. మండల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో లక్ష్మప్పను గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుబుడుదీపిక వేణుగోపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

